క్లుప్తంగా

తూము పరిసరాలు శుభ్రం



తూము పరిసరాలను శుభ్రం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

తుర్కయంజాల్: మాసబ్‌చెరువులోని కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాలకు గురువుతున్నారని సోమవారం 'సాక్షి' దిన పత్రికలో 'కాలుష్య కోరల్లో మాసబ్ చెరువు' అనే కథనాన్ని ప్రచురించింది. దీంతో స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఇంజాపూర్ 24వ వార్డులోని శ్రీరంగాపురం కాలనీ తూమును పరిశీలించారు. చనిపోయి దుర్వాసన వెదజల్లుతోన్న చేపలు, వ్యర్థాలను తొలగించాలని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కు సూచించారు. ఈ మేరకు ఉదయం నుంచి మున్సిపల్ సిబ్బంది శ్రమించి చనిపోయిన చేపలు తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. దీంతో స్థానికులకు దుర్వాసన నుంచి ఉపశమనం లభించింది.

వైభవంగా రథోత్సవం

కడ్తాల్: మండల పరిధిలోని రావిచేడ్ గ్రామంలో వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం తెల్లవారుజామున స్వామి వారి రథోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు రామానుజన్‌చార్యులు, చిదంబర చార్యుల పూజల నడుమ ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామి ఉత్సవమూర్తులకు ఊరేగింపు నిర్వహించారు. భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. భక్తులు రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు.

పదో తరగతి విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధిలోని బాటసింగారం జెడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు మా గురువు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పిల్లలకు ప్యాడ్స్, నోట్ బుక్స్, పెన్, స్కేల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీకాంత్‌రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు, గడ్డం నవీన్ , గోపి, రాజు, సుధీర్ పాల్గొన్నారు.

342 మందికి కంటి పరీక్షలు

తలకొండపల్లి: మండల పరిధిలోని అంతారం, పడకల్ కంటి వైద్య శిబిరాల్లో సోమవారం 342 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 18 సంవత్సరాలు పైబడిన వారు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కల్పన, స్నేహ, సైదమ్మ కోరారు. దృష్టి లోపాలున్నవారికి కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మల్లికార్జున్, హెచ్ఎ మల్లయ్య, రామచంద్రయ్య, నర్సింహ, రవి కుమార్, శివకుమార్, నాగమల్లీశ్వరి ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలు

తలకొండపల్లి: మండల పరిధిలోని దేవునిపడకల్ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. తిరుమల తిరుపతి దేవస్థాన ఆలయంగా ప్రసిద్ధి చెందడంతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సోమవారం ఆలయంలో వేంకటేశ్వర స్వామికి అభిషేకం, అంకురార్పణ, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీశైలం, ఉప సర్పంచ్ తిరుపతి, ఆలయ అసిస్టెంట్ ఆంజనేయులు, చైర్మన్ రాజ్ కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శంకర్, మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, లక్ష్మయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రవి, స్వామి, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



డిగ్రీ కళాశాలలో మహిళా అధ్యాపకులకు సన్మానం

ఇబ్రహీంపట్నం: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను సోమవారం ఇబ్రహీంపట్నంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా లెక్చరర్లను సన్మానించారు. అలాగే.. వినోబానగర్‌లోని జ్ఞానసరస్వతి ఫౌండేషన్, సాద్రి ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రముఖ సైకాలజిస్ట్ భరద్వాజ్, జీఎస్ఎఫ్ వ్యవస్థాపకులు సదా వెంకట్, ఎస్‌బీఐ మేనేజర్ నిఖిత, సాద్రి ఇన్‌చార్జి ప్రమోద, డాక్టర్ నాగలక్ష్మి, రాంరెడ్డి, కేజీబీవీ, నల్లకంచె గురుకుల పాఠశాల బాలికలు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రభు, వైస్ ప్రిన్సిపల్ నాగోజీలు పాల్గొన్నారు.

కంటి వెలుగు దేశానికే ఆదర్శం

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: కంటి వెలుగు కార్యక్రమంతో ఎంతో మంది మేలు జరుగుతోందని.. ఈ పథకం దేశానికే ఆదర్శమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎల్మినేడు గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ ఎద్మ అశోక్‌వర్ధన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శమన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తున్నట్లు వివరించారు. ప్రతీ ఒక్కరు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు. ఆకుకూరలు, గుడ్లు, చేపలు ఆహారంగా తీసుకుంటే కంటి సమస్యలు దరిచేరవన్నారు. మనం తీసుకునే ఆహారంలో అన్నం వీలైనంతగా తగ్గించాలన్నారు. బీపీ, షుగర్ ఉన్న వృద్ధులు, నడిఈడు వయస్సున్న వారు తప్పక కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కలుషిత నీటి వల్ల సైతం కంటి సమస్యలు వస్తాయని.. అందుకే ప్రతీ ఒక్కరు మిషన్ భగీరథ నీటినే సేవించాలని చెప్పారు. ఈ కంటి వెలుగు శిబిరం పది రోజుల పాటు ఎల్మినేడు, రెండు రోజులు మెటిల్లాలో కొనసాగుతోందని ప్రతీ ఒక్కరు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్మినేడు గ్రామంలో పీహెచ్‌సీ కేంద్రం తీసుకురావడంతో ప్రజలకు సులువుగా వైద్యం అందుతుందన్నారు. గ్రామాభివృద్ధికి సీసీ రోడ్లు, ఇరువైపుల బీటీ రోడ్లు, సబ్‌స్టేషన్, తాగునీరు వసతులు కల్పించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ ధరణి కుమార్, ఎల్మినేడు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నాగయ్య, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ మార్తా, వార్డు సభ్యులు మహేశ్, నర్సింహ, టీఆర్ఎస్ అధ్యక్షుడు నర్సింహ, బుట్టి బుగ్గ రాములు, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

దళిత సీఎం ఎక్కడ..?

- హామీల అమలులో సీఎం కేసీఆర్ విఫలం
- హాత్ సే హాత్ జోడో యాత్రలో మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



నెర్రపల్లిలో ప్రజలకు అభివాదం చేస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: దళితుడిని సీఎం చేస్తానని, వారికి మూడెకరాల భూమిని ఇస్తామని చెప్పి గద్దెనెక్కిన సీఎం ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మండిపడ్డారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఆదివారం రాత్రి ఆయన దండుమైలారం, రాయపోల్ గ్రామాల్లో పర్యటించారు. గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడగానే హామీలన్నీ మరిచారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.500లకే వంట గ్యాస్ అందిస్తామన్నారు. ఖాళీ స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థికసాయం, రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్నారు. కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు భూపతి గాళ్ల మహిపాల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్‌రెడ్డి, కొత్తకుర్మ మంగ, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కంపెనీ మూసివేతకు రిలే దీక్షలు

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్



మాట్లాడుతున్న పరమేశ్

కడ్తాల్: అన్మాస్ గ్రామ సమీపంలోని ఎక్స్‌ప్లో ఫ్యాబ్ మెటల్ కంపెనీ నుంచి వస్తున్న శబ్దాల వల్ల, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. కంపెనీ మూసివేయాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు విన్నవించినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇందుకు నిరసనగా, కంపెనీకి వ్యతిరేకంగా మండల కేంద్రంలో భారీ రిలే దీక్షలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేశ్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో కంపెనీ పరిసర గ్రామాల ప్రజలు, నాయకులతో సమావేశమయ్యారు. కంపెనీ మూసివేతకు చర్యలు తీసుకోకుంటే ఆమరణ దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, సర్పంచ్ యాదయ్య, ఉప సర్పంచ్ ఎల్లగౌడ్, ఎంపీటీసీ సభ్యురాలు మంజుల, మార్కెట్ డైరెక్టర్ నర్సింహగౌడ్, నాయకులు రాజేందర్, మహేశ్, ఈదమయ్య, వెంకట్‌రెడ్డి, రమేశ్, భాస్కర్, శ్రీకాంత్, మహేశ్, శివసాయి, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎంపీ కోమటిరెడ్డి దిష్టిబొమ్మ దహనం



ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఈసీ శేఖర్‌గౌడ్

ఇబ్రహీంపట్నం: కాంగ్రెస్ నాయకుడు ఈసీ శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఇబ్రహీంపటన్నంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బలహీన వర్గాలకు చెందిన నాయకుడు చెరుకు సుధాకర్‌ను చంపుతానని బెదిరించడం సరి కాదని ఖండించారు. ఆయన రౌడీయిజానికి పాల్పడితే భయపడేది లేదని హెచ్చరించారు. ఇలాంటి వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

'మహిళా ధూంధాం' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు, ఉపాధ్యాయిలు

కడ్తాల్: పురుషులతో సమానంగా మహిళలు దేశాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారని, మహిళలు ప్రతీ రంగంలో రాణించేలా, మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని మహనీయుల గళం అధ్యక్షుడు పాలాది శ్రీకాంత్, యువజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోల రాఘవేందర్ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమనగల్లు పట్టణంలో ఈనెల 10న 'మహిళా ధూంధాం' నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయినులు, విద్యార్థినులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహనీయుల గళం ఉపాధ్యక్షుడు కొమ్ము బాల్‌రాజ్, నాయకులు శంకర్, పాఠశాల హెచ్ఎం విజయ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

గోపాలస్వామికి గజవాహన సేవ

కొనసాగుతున్న ఆలయ బ్రహ్మోత్సవాలు



గజవాహన సేవలో పాల్గొన్న భక్తులు

తలకొండపల్లి: మండల పరిధిలోని చుక్కాపూర్ కలికదోనగుట్ట గోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం రాత్రి దోపోత్సవం, గజవాహన సేవ ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త సిద్ధాంతి పట్టాభి రామశర్మ స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. గోపాల స్వామి నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. సోమవారం ఉదయం చక్రతీర్థం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఉత్సవ విగ్రహాలకు కోనేటిలో అభిషేకం చేశారు. అనంతరం శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, ట్రస్టు చైర్మన్ పట్టాభిరామశర్మ, ఆలయ కార్యనిర్వాహక ముఖ్య సభ్యులు కృష్ణమూర్తిశర్మ, నితిన్‌శర్మ, భక్తులు శ్యాంసుందర్, నారాయణ, కృష్ణయ్య, అశోక్‌రెడ్డి, జంగయ్య, రాములు, పర్వతాలు, నారాయణ, ఎల్లయ్య, మల్లయ్య, మల్లారెడ్డి, పాండు, శ్రీనివాసురెడ్డి, బాస్కర్‌రెడ్డి, బాలయ్య, వీరయ్య, చెన్నయ్య, మైసయ్య, సాయిలు, రామచంద్రయ్య, నర్సింహ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా మాణిక్‌రెడ్డిని గెలిపించండి



తలకొండపల్లి: చంద్రధనలో ప్రచారం చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి భగవంత్‌రాజ్

ఆమనగల్లు/తలకొండపల్లి: మాణిక్‌రెడ్డి గెలుపుతోనే విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమవుతాయని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి భగవంత్ రాజ్ అన్నారు. సోమవారం ఆమనగల్లు, తలకొండపల్లి మండలాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బాగాంధీ విద్యాలయాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం యూటీఎఫ్ అభ్యర్థి మాణిక్‌రెడ్డికి మద్దతుగా సంఘం నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి భగవంత్‌రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టకపోవడం వల్ల విద్యారంగం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు కొనసాగించలేక చదువులు మాన్పించే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కోర్టు కేసుల విషయంలో చొరవ తీసుకుని వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రాములయ్య, నాయకులు శ్రీనివాసులు, ఆంజనేయులు, సురేశ్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

అదాని మేలు కోసమే ప్రధాని

ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి



మాట్లాడుతున్న వంశీచంద్‌రెడ్డి

ఆమనగల్లు: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోందని ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థలైన ఎస్‌బీఐ, ఎల్ఐసీల ద్వారా బలవంతంగా అదాని కంపెనీల్లో పెట్టుబడులు పెట్టి ప్రభుత్వ రంగ సంస్థలకు నష్టం చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట ఆందోళన చేపట్టారు. అంతకు మందు పార్టీ జెండాలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సమావేశంలో వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ.. అదాని మేలు కోసమే ప్రధాని శ్రమిస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒకరిద్దరు బడా వ్యాపారుల కోసం దేశ ఆర్థికవ్యవస్థనంతా దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. మోదీ పాలనలో ప్రభుత్వరంగ సంస్థలన్నీ నిర్వీర్యం అవుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో అనేక ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి ఉపాధి కల్పిస్తే బీజేపీ వాటిని ఒక్కొక్కటిగా అమ్ముతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న మోదీకి ఈ ఎన్నికలలో గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు. ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అతిథులుగా పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డిలు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి జి.శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి బిక్యానాయక్, ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు రాములు, ప్రభాకర్‌రెడ్డి, బిచ్యానాయక్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మానయ్య, నాయకులు ఖలీల్, జహంగీర్‌బాబా, దశరథం, వెంకటేశ్, అనిల్, వస్పుల శ్రీశైలం, కృష్ణానాయక్, అలీం, శ్రీకాంత్, రఘు, మహేశ్, హీరాసింగ్, అజీం, ఇమ్రాన్, ఫరీద్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

ఎంపీడీఓ విజయలక్ష్మి

యాచారం: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు తప్పక నిబంధనలు పాటించాలని ఎంపీడీఓ విజయలక్ష్మి సూచించారు. పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం ఆమె మండల కేంద్రంలో పర్యటించారు. ఫ్లెక్సీలు తీసేయాలని, గోడలపై రాతలను తొలగించాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల నియామావళి పాటించకుంటే చర్యలు తీసుకుంటామని సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల ద్వారా చేపట్టే పనుల రికార్డులను పరిశీలించారు. ఉపాధి కూలీలు పనులకు వెళ్తున్నారా..? నర్సరీల్లో మొక్కల పెంపకంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

పోరాడే వ్యక్తికి అవకాశం ఇవ్వండి


టీ పీఆర్టీయూ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి



చెన్నారెడ్డిగూడ పాఠశాలలో పీఆర్టీయూ నాయకుల ప్రచారం

మంచాల: ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి అని.. ఆయనకు మరోసారి అవకాశం ఇవ్వాలని టీ పీఆర్టీయూ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తారి రాజిరెడ్డి ఉపాధ్యాయులను కోరారు. సోమవారం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి జనార్ధన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటేయాలని కోరారు. ఆయన చట్ట సభల్లో గళమెత్తి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాడారని చెప్పారు. గత పీఆర్సీలో 30శాతం ఫిట్‌మెంట్ ఇప్పించారని గుర్తు చేశారు. సీపీఎస్ రద్దుకు చర్యలు తీసుకుంటారన్నారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల అభ్యర్థిగా కాటేపల్లి జనార్ధన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా బాధ్యులు జె.కరుణాకర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు కృష్ణ పాల్గొన్నారు.

కాముడి దహనం



కడ్తాల్: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో హోలీ పండుగను పురస్కరించుకుని ఆయా గ్రామాల్లో సోమవారం రాత్రి కాముడి దహన కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో యువకులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి సీఎం కృషి



సీఎం కేసీఆర్ చిత్రపటంపై రంగులు చల్లి అభిమానాన్ని చాటుతున్న మహిళలు

సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహా రెడ్డి

కడ్తాల్: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా, తెలంగాణలో మహిళా సంక్షేమాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పించి హోలీ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి రంగులు చల్లి, హోలీ ఆడి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణ, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు మహేశ్‌గౌడ్, నాగార్జున, శ్రీనునాయక్ సురేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

అవినీతిపై చర్యలు తీసుకోండి

అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు



అదనపు కలెక్టర్ తిరుపతిరావుకు ఫిర్యాదు చేస్తున్న మంచాల పీఏసీఎస్ డైరెక్టర్లు

మంచాల: మంచాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని పీఏసీఎస్ డైరెక్టర్లు అడిషనల్ కలెక్టర్ తిరుపతిరావుకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచాల సహకార సంఘంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు. వరి ధాన్యం కొనుగోలు మొదలు భవన నిర్మాణం వరకు అన్నింటిలోనూ అవినీతికి పాల్పడ్డారన్నారు. ప్రశ్నించిన డైరెక్టర్లపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంచాల పీఏసీఎస్ డైరెక్టర్లు వెదిరె హన్మంత్‌రెడ్డి, జెనిగె వెంకటేశ్, వేణుగోపాల రావు, కొంగర జనార్ధన్‌రెడ్డి, మణెమ్మ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి యాత్రతో బీఆర్ఎస్‌కు గుబులు

పీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి



రేవంత్‌రెడ్డితో కలిసి నడుస్తున్న మధుసూదన్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్: ఏఐసీసీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్రకు ప్రజలకు విశేష స్పందన వస్తోందని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కొనసాగుతున్న యాత్రలో రేవంత్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ పాలనను ప్రజ లు తరిమికొట్టే రోజు లు దగ్గర పడ్డాయన్నారు. రేవంత్‌రెడ్డి యాత్రతో అధికార పార్టీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని త్వరలోనే ఇబ్రహీంపట్నంలో రేవంత్‌రెడ్డి యాత్ర ఉంటుందని తెలిపారు. యాత్రలో శివకుమార్, సతీశ్‌గౌడ్, ప్రవీణ్, వెంకట్, కిరణ్, గణేశ్, శ్రీశైలం పాల్గొన్నారు.

'సీలింగ్' సమస్యల పరిష్కారానికి చర్యలు

మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధిలోని మజీద్‌పూర్‌లో సీలింగ్ భూముల సమస్యల్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. ఆదివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాల సమయంలో గ్రామానికి రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామానికి వచ్చే మార్గంలో ఉన్న రెండు వంతెన నిర్మాణాల బాధ్యత తీసుకుంటానని ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు విష్ణుగౌడ్, గ్రామ అధ్యక్షుడు నాగరాజు, నర్సింహగౌడ్, పాపయ్య, గోవర్ధన్ గౌడ్, జంగమయ్య, శ్రవణ్ చారి, సురేశ్‌గౌడ్, యాదగిరి, శేఖర్ గుప్తా, సత్యనారాయణ, రమాదేవి, సురేఖ, శ్రీలత పాల్గొన్నారు.